## సంబంధమైన కట్టడపురాయి నెం. 127.

# రెండు స్వభావములు

## (Two Natures)

రోమా 7:14–20 గురించి సహోదరుడు బ్రెన్‌హాంకు ప్రశ్నవేయబడింది.

“ధర్మశాస్త్రము ఆత్మసంబంధమైనదని యెరుగుదుము. అయితే నేను పాపమునకు అమ్మబడి శరీరసంబంధినైయున్నాను. ఏలయనగా నేను చేయునది నేనెరుగను, నేను చేయ నిశ్చయించునది చేయక ద్వేషించు నదియే చేయుచున్నాను. ఇచ్ఛయింపనిది నేను చేసిన యెడల ధర్మశాస్త్రము శ్రేష్టమైనదైనట్టు ఒప్పుకొనుచున్నాను. కావున ఇకను దానిని చేయునది. నాయందు నివశించు పాపమే గాని నేను కాదు. నాయందు, అనగా నాశరీరమందు మంచిది. ఏదియు నివశించదని నేనెరుగుదును. మేలైనది చేయవలెను కోరిక నాకు కలుగుచున్నది. గాని, దానిని చేయుట నాకు కలుగుటలేదు. నేను చేయగోరు మేలుచేయక, చేయగోరని కీడు చేయుచున్నాను. నేను కోరనిదానిని చేసిన యెడల, దానిని చేయునది నాయందు నివశించు పాపమే గానియికను నేను కాదు. కాబట్టి మేలు చేయగోరు నాకు కీడు చేయుట లి కలుగుచున్నదను ఒక నియమము నాకు కనపడుచున్నది”.

ఇవి ఆయన యొక వివరణలు :

దీనిని కొంచెమునన్ను రుద్దనివ్వండి, అప్పుడు మీరు చూడగలరు. పౌలు అన్నాడు. నాలో ఇద్దరు వ్యక్తులున్నారు: నేను మేలు చేయాలని ఒకటి కోరుచున్నది: కీడు చేయాలని మరొకటి కోరుచున్నది, మరియు నేను మేలు చేయుటకు ప్రయత్నించు చున్న ప్రతిసారి, కీడునన్ను ఆటంకపరుచుచున్నది”. “నీవు ఒక భాహ్యాపురుషుడవై యున్నావు. అది పంచేంద్రియముల చేత నియంత్రణ చేయబడుతుంది: నీవు ఒక అంతరంగ పురుషుడవై యున్నావు. అది ఒకే జ్ఞానేంద్రియమైన విశ్వాసము ద్వారా నియంత్రణ చేయబడుతుంది. అది ఈ పంచేంద్రియములన్నిటితో సమ్మతించదు. అయితే ఒకటి మరొక దానికి విరుద్ధంగా యున్నది. ఇప్పుడు పంచేంద్రియములన్ని, విశ్వాసముతో సమ్మతించనప్పుడు, అప్పుడు పంచేంద్రియములను, ఒంటరిగా విడిచి పెట్టుము. ఇప్పుడు, ఉదాహరణకు, యేసు ఇక్కడ ఒకమాట చెప్పాడు. ఒక వాగ్దానము..

అంతరంగ పురుషుడు అది సత్యమని చెపుతాడు, బాహ్యాపురుషుడు నీ పట్ల అది సత్యము కాదది తర్కిస్తాడు, అప్పుడు బాహ్యాపురుషుని మర్చిపోయి, అంతరంగపురుషుని, అంగీకరించుము. ఇప్పుడు, దానిని గూర్చియే ఇక్కడ పౌలు మాట్లాడుచున్నాడు. అతడు దర్మశాస్త్రము క్రింద శరీరానుసారమైన పాపమునకు అమ్మబడినాడు. మనలో ప్రతిఒక్కరు అలాగే యున్నాము. ఆ కారణమును బట్టి మనము కలిగియున్న ఇబ్బందుటను కలిగియున్నాము. నాలుగులేక ఐదుసార్లు పెండ్లిచేసుకోవటం, ఇది, అది, అన్ని రకముల పాపములు, వ్యభిచారములు, మన జీవితములన్నిటి గుండా సమస్తము కలిగియున్నాము. కారణము ఆకార్యములను బట్టియే, మనము శరీరాను సారులమై యున్నాము, మరియు అభాగము నశించాలి అయితే అప్పుడు, లోపట, ఆత్మ మనిషి యున్నాడు, లోపల అత్య యున్నది. దేవుని యొక్క వాక్యమునందలి విశ్వాసము, అప్పుడు దేవుడు చెప్పిన దానిని అంగీకరించుట ద్వారా, బాహ్య శరీరమును విశ్వాసము ద్వారా వాక్యమునకు లోపర్చుతాము.

నేను ఒక గురుగుగింజను తీసుకొని దాని నుండి ఒకగోధమగింజను ఎలా తయారు చేయగలను? అదిచేయుట నాకు అసాధ్యము. అది ఒకే మార్గము ద్వారా జరుగగలదు. అదేమనగా ఆ గురుగుగింజలోనికి "గోధుమ జీవము"ను ఎక్కించుట ద్వారా అది ఒక గురుగునుండి ఒక్క గోదుమగా మారగలదు. అప్పుడు నీవు గురుగు గింజను పాతి పెట్టినట్లైతే అప్పుడు అది ఒక్క గోధుమగింజను ఉత్పత్తి చేస్తుంది. కారణమేమనగా గురుగు గింజలోనికి గోధుమ గింజజీవము ఎక్కించబడినది. మరియు గురుగింజ యొక్క జీవము బయటకు తీసి వేయబడియున్నది. కాని ఇంకనూ గురుగు గింజ యొక్క స్వభావముతో అంటుకొనే స్వభావముగానే యున్నది. అది ఎప్పటివరకనగా ఈ నూతన జీవము పూర్తిగా నేలలో నుండి అభివృద్ధి చెంది దానిని తిరిగిపైకి లేవు వరకు. అది పైకి వచ్చినపుడు, అది ఇక ఎంతమాత్రము గురుగుగింజ కాదు కాని గోధుమ-గోధుమగింజ. కాని అది భూమి మీదయుండి యుండగా భూమిలోనుండి.... అది ఒక గురుగైయున్నది, అది ఇంకనూ అతుక్కునే స్వభావమును కలిగియున్నది, కాని దానిలోపల అది గోధుమ గింజస్వభావమును కలిగియున్నది.

నీవు ఈ జీవితములో యున్నంత కాలము, శరీర స్వభావమును కలిగి అతుక్కొనే వాడవుగా యుంటావు, నీవు జీవించినంతకాలము అదినిన్ను బాధిస్తుంది. కాని నీ లోపట, నీవు తిరిగి జన్మించి యున్నావు. మరియు నీవు తిరిగి లేపబడినపుడు, నీవు క్రీస్తు యొక్క స్వారూప్యములోనికి వస్తావు. మరియు పాపమంతయూ నీనుండి వెళ్ళి పోతుంది. చూడండి? అదే విశేషము... నేను దీనిని చెప్పవచ్చునా? ఇండియా వారు మనకు వింతైన ప్రజలు. నీవు ఎ వారిని తెలుసుకొన్నట్లైతే, వారు మంచివారు.

ఆరిజోనాలోని ఫినిక్సులో ఒకరు నాకు గుర్తున్నారు. బిల్లీ ప్రార్ధనా కార్డులను ఇచ్చుటకు వెళ్ళుచున్నాడు. అతడు కేవలము అక్కడ నిలబడి ప్రార్ధనా కార్డులు బయటకు ఇస్తాడు. ఆ ప్రజలు అక్కడకు పరుగెత్తి వెళ్ళి ప్రార్ధనా కార్డులను లాగుకొంటారు.... బాగుగా ఆరోగ్యముగానే యున్న వారు, చిన్న తలనొప్పి, పంటినొప్పి, ఏదో వ్రేళ్ళ భాధకొరకు మాత్రమే వారు ప్రార్ధన కార్డులు తీసుకొంటారు. అక్కడ నిజముగా చనిపోవుచూ కాన్సర్లో భాధపడుచున్న వారు దీనులైన కుంటివారు, ప్రార్ధనా వరుసలోనికి వచ్చుటలేదు. నేనన్నాను. బిల్లీ అక్కడకు వెళ్ళి వారి ఇబ్బంది. ఏమిటో అడగమన్నాను. వారికి కాన్సర్లోక పోయినా ఏదైనా భయంకరమైన వ్యాధి లేక అలాటిది. ఏదైనా వారిని చంపబోవుచున్న వ్యాధియున్నట్లైతే, వారికి ప్రార్ధనా కార్డులు ఇవ్వవద్దు, ప్రభువు సహాయము చేయనియెడల చనిపోవుటకు సిద్ధముగా యున్న వారిని తిన్నగా ప్రార్ధనా వరుసలోనికి తెమ్ము. ఇతరులు కనిపెట్టనిమ్ముావారు వేగిరముగా వరుసలోనికి రానిమ్ము". "మంచిది. నేను చేస్తాను".

అతడు అక్కడకు వెళ్ళినపుడు, అతడు ఒక వింతైన ఇండియన్.... వారు చాలా వింతైనవారు– అతడు కుర్చీలో కూర్చోలేదు. వారు అతనిని ఒక కుర్చీని ఇచ్చారు, కాని అతడు ఎంగుదారము క్రింద నేల మీద కూర్చొన్నాడు. అతడు టోపిని ధరించాడు. టోపీని తీసివేయలేదు. దాని వెనుక కొన్ని ఈకెలను గ్రూచ్చికొని కూర్చొని యున్నాడు. బిల్లీ అతని యొద్దకు నడిచివెళ్ళి, అతనిని దాటుచూ, "నీకు ప్రార్ధనా కార్డు కావాలా"? అని అన్నాడు.

అతడు "హాయ్" అన్నాడు..

అతడున్నాడు. "చీఫ్, నీ ఇబ్బంది ఏమిటి"

అతడున్నాడు, “నేను రోగిని”

అతడున్నాడు, “కానీ నీ ఇబ్బంది ఏమిటి?

అతడున్నాడు. “నేను రోగిని!”

అతడున్నాడు.” నీ ఇబ్బంది ఏమిటో నేను తెలుసుకోవాలి”

అతడున్నాడు. “నేను రోగిని..

అతని నుండి అతడు పొందేది అంతవరకే,” మంచిది, నేను కొన్ని నిమిషములలో “వస్తాను.” అన్నాడు. కాబట్టి బిల్లీ వెళుతూ ప్రజలను అడుగుతున్నాడు. ఆ వృద్ధ ఇండియను ఆ ప్రార్ధనా కార్డులు బాగాబాగా తరిగి పోవటం చూస్తున్నాడు. అతడు జేబులో నుండి ప్రార్ధనా కార్డులను పైకి తీసిన ప్రతిసారి అవి తగ్గిపోతున్నాయి. కాబట్టి కొద్ది సేపటికి, ఆ వృద్ధ ఇండియను పైకిలేచి, పైకి నడిచివచ్చి బిల్లీని వీపు నిమిరి దానిలో అతడు కూడా యున్నాడని గుర్తుచేశాడు. అతడన్నాడు, “చీఫ్, నీ ఇబ్బంది ఏమిటి?

అతడున్నాడు. “నేను రోగిని “.

అతడన్నాడు, “మంచిది, చీఫ్, నీవు నాకు చెప్పాలి, ఎందుకంటే కేవలము తలనొప్పి కడుపునొప్పి, అలాటివాటి కొరకు నాన్న ప్రార్ధనా కార్డులను ఇవ్వవద్దన్నాడు.

బాగా వ్యాధిగా యున్నవారికి ప్రార్ధనా కార్డును ఇస్తాను. “ఛీఫ్ నీవు ఎంతగా రోగివి”, అన్నాడు.

అతడున్నాడు, “నీవు ఎంత జబ్బుగా వున్నావు, చీఫ్ ?”

అతడన్నాడు, “నేను రోగిని”. అతడు మరలా కూర్చొన్నాడు. నిజముగా అతని కార్డులు నిజముగా అయిపోతున్నాయి. కొన్ని నిమిషములు (అతడు కార్డులను గమనిస్తునే యున్నాడు) అతడు తిరిగి వచ్చి బిల్లీని మెల్లగా తాకాడు. బిల్లీ అతని చేతిలో కార్డును ఉంచాడు.” అన్నాడు, “చీఫ్, నీవు వెళ్ళి అక్కడ, నేను రోగిని”, అని వ్రాయి.

అతడు ప్రార్థనా వరుసలోనికి వచ్చాడు. నేను అతని కొరకు ప్రార్థన చేస్తున్నాను, నేనన్నాను”, ఛీఫ్, నీవు నమ్ముచున్నావా?”

అతడున్నాడు. " అది సరియే",

నేనన్నాను", మంచిది, దేవుడు నిన్ను స్వస్థపర్చుతాడని నమ్ముతావా?"

అతడన్నాడు, "అది సరియే".

నేనన్నాను. "నీవు మంచి బాలుడిగా యుంటావు?"

అతడున్నాడు. "అది సరియే",

ఒక వారము తరువాత నేను అతనిని కలుసుకొన్నాను, నేనన్నాను. "చీఫ్, నీవు బాగుగానే యున్నావా?"

అతడున్నాడు. "అదిసరియే". నేను ఆ మిషనరీతో మాట్లాడాను. దానిని తెలుసు కొంటానికి వచ్చానన్నాడు. ఆ వృద్ధుడు తెల్లని మీసాలు కలిగియున్నాడు. వారు అక్క యున్న ఒక తెగవారు? నేను అతని పేరును తలంచలేను, అతడన్నాడు, బ్రెన్హాం సోదరుడా, అతడు చెప్పేది అంతమట్టుకే, "నేను రోగిని", అనుమాటను నేను అతనికి నేర్పాను." అంతమట్టుకే అతడు చెప్పగలడు", అది సత్యము", కాబట్టి అది దానిని గూర్చియే, మీరుచూడండి. "అది నిజము నేను రోగిని' అన్నాడు.

ఎవరో నాతో అన్నారు, అతడు ఒకప్పుడు మార్పుచెందిన మనిషి, పరిశుద్ధాత్మను పొందియున్నాడు, "నీవు ఎలా గడుపుచున్నావు?" అని అతడు అతనితో అన్నాడు. అతడన్నాడు. చాలా చక్కగా వున్నావు, చాలా చెడ్డగా యున్నాను.".

అతడన్నాడు, ''చాలా చక్కగా, చాలా చెడ్డగా యున్నాననుటలో నీ భావమేమిటి?" అతడన్నాడు, "బాగుంది, నేను పరిశుద్ధాత్మను పొందినప్పటి నుండి".

"అతడున్నాడు." నాలో రెండు కుక్కలున్నాయి. వాటిలో ఒకటి నల్లని కుక్క, మరొకటి తెల్లని కుక్క" మరియు అతడున్నాడు," అవి ఎల్లప్పుడు వాదించు కొంటున్నాయి" అన్నాడు." అవి మొరుగుతూ ఒక దానితో ఒకటి పోరాడుచున్నాయి". అన్నాడు, తెల్లని కుక్క నేను మంచి చేయాలని కోరుతుంది, మరియు నల్లని కుక్క నేను చెడు చేయాలని కోరుతుంది.

అన్నాను", బాగుంది, చీఫ్, వాటిలో ఏది పందెములో గెలుస్తుంది? "అతడన్నాడు, "చీఫ్ దేనికి ఎక్కువుగా ఆహారము పెడితే దానిపై అది ఆధారపడు తుంది", కాబట్టి ఇక్కడ అది మంచి జవాబుగా యున్నదని తలస్తాను చూడండి?

అది నీలోని నీ దేహము యొక్కయుద్ధము పై సరిగ్గా ఆధారపడియున్నది. అది నీవు దేనికి వడ్డిస్తే, ఏ స్వభావమునకు వడ్డిస్తే, అది దానిపై ఆధారపడియున్నది, అది లోక సంభంధమైన శరీర స్వభావమునకు నీ లోక కార్యములచేత ఎక్కువగా వడ్డించుటమా లేక ఆత్మసంబంధమైన స్వభావమునకు దేవుని యొక్క కార్యములను వడ్డించడమా, అను దానిపై అది ఆధారపడియున్నది.

దానికి అన్వర్తించు దేవుని యొక్క మాటలు చదువుదాము రోమా 6:12-14, “కాబట్టి శరీర రాశలకు లోబడునట్లుగా చావునకులోనైన

మీ శరీరమందు పాపమును ఏలనియ్యకుడి మరియు మీ అవయవములను దుర్నీతి “సాధనములుగా పాపమునకు అప్పగింపకుడి, అయితే మృతులలో నుండి సజీవులమనుకొని, “మిమ్మును మీరే దేవునికి అప్పగించుకొనుడి. మీ అవయములను నీతి సాధనములుగా దేవునికి అప్పగించుడి, మీరు కృపకే గాని ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారుగనుక పాపము మీమీద ప్రభుత్వముచేయదు”.

రోమా 5:20-21, “ మరియు అపరాధము విస్తరించునట్లుగా ధర్మశాస్త్రము ప్రవేశించెను. అయినను పాపము మరణమును ఆధారము చేసికొని యేలాగు ఏలెనో, అలాగే నిత్యజీవము కలుగుటకై నీతి ద్వారా కృపయు మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా ఏలు నిమిత్తము పాపమెక్కడ విస్తరించెనో అక్కడ కృప అపరిమితముగా విస్తరించెను”.. గలతీ 1:16-18, “నేను చెప్పినదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరము ఆత్మకును, ఆత్మ శరీరమునకును విరోధముగాఅపేక్షించును. ఇవి యొక దాని కొకటి వ్యతిరేకముగా ఉన్నవి. గనుక మీరేవిచేయ నిశ్చయింతురో వాటిని చేయకుందురు. మీరు ఆత్మచేత నడిపింపబడిన యెడల ధర్మశాస్త్రమునకు లోనైన వారుకారు.” ఇంకా ముందుకు చదువుదాము ప్రకటన 1:1-2,

“యేసుక్రీస్తు తనదాసులకు కనపరచుటకు దేవుడాయనకు అను గ్రహించిన ప్రత్యక్షత. ఈ సంగతులు త్వరలో సంభవింపనై యున్నది. ఆయన తన దూతద్వారా వర్తమానము పంపి తన దాసుడైన యోహానుకు వాటిని సూచించెను. అతడు దేవుని వాక్యమును గూర్చియు, యేసుక్రీస్తు. సాక్ష్యమును గూర్చియు తాను చూచినంతమట్టుకు సాక్ష్యమిచ్చెను.”

పెంతికొస్తు తరువాత దరిదాపుగా వింతగా అరవైసంవత్సరముల తరువాత, త్వరలో సంభవించనై యున్న సంగతులను గూర్చి సాక్ష్యమిచ్చుటకు, ఆయన తన దూతను యోహాను నొద్దకు పంపుచున్నాడు. ఇప్పుడు ప్రకటన గ్రంథము ఎన్నడైనా ఎప్పుడు వ్రాయబడి యున్నది? మొదటిస్థానములో, అది జగత్తు పునాధికి ముందే వ్రాయబడింది. మరియు, యోహాను, కేవలము పరిశుద్ధాత్మతో నింపబడిన హృదయము ద్వారా !

దేవుని యొక్క దూతలు ఒక్కటిగా స్నేహము. ఓ, మీరు దానిని గ్రహిస్తారని నా ఆశ, అది స్వేచ్ఛగా తిన్నగా అక్కడ విడిచిపెట్టబడింది. చూడండి! మరియు నీలో నీవు పరిశుద్ధాత్మను కలిగియున్నట్లైతే, అప్పుడు నీవు అదృశ్యమైన ప్రపంచములో మరియు సహజాతీతమైన దానితో స్నేహమునకు ఒక అభ్యర్థివైయున్నావు. ఆశ్చర్యము లేదు, ప్రజలు ఆకార్యముల యందు నమ్మకముంచరు, వారు ఎన్నడూ సహవాసములోనికి రాలేదు. నమ్మునది ఇక్కడ వారికి ఏమియులేదు, కాని పరిశు ద్ధాత్మ హృదయములోనికి వచ్చినపుడు, త్వరగా అతడు రెండంతల జీవిగా మారతాడుబీ ఒకటి భూసంభంధమైనది. అది చనిపోతుంది.

మరొకటి జీవించుటకు పరలోకములో యున్నది. ఆమెన్. అతని దేహములో, అతడు  ఇంకనూ మరణమునకు బద్ధుడైయున్నాడు. కాని అతని ఆత్మలో, అతడు మరణములో నుండి జీవమునకు మారియున్నాడు. అతని శరీరములో, అతడు పంచేంద్రియముల ద్వారా భూమితో సంభందమును కలిగియున్నాడు. అతని ఆత్మలో, పరిశుద్ధాత్మ ద్వారా అతడు దేవునితో సంభంధమును కలిగియున్నాడు. మరియు దేవుని యొక్క దూతలు వారిని దర్శిస్తాయి. వారితో మాట్లాడతాయి. ఆ వ్యక్తికి దేవుని నుండి వర్తమానములు తెచ్చుటకు, దేవునినుండి బయలు పర్చుటకు, వారు దేవుని చేత పంపబడిన వర్తమానికులైయున్నారు. మొదటి కార్యములను మొదటిగా చేయుటకు అతడు బయలు వెళతాడు, పునాది వేయబడకముందు నీవు కప్పును ఉంచలేవు. చూడండి? కాబట్టి మనము దానిని గుర్తుంచుకోవాలి, మొదటి సంగతులు. మొదలుగా యుంచండి! "మొదట దేవుని రాజ్యమును మరియు ఆయన నీతిని వెదకుడి; అప్పుడు అవన్నియు నీకు అనుగ్రహించబడును."

మనము పొరపాట్లు చేస్తామని మనకు తెలుసు, నీవు తప్పకవాటి వైపు చూడరాదు. అవి నీ పొరపాట్లుకావు, ఏలయనగా నీవు ఎల్లప్పుడు వాటిని కలిగి యుండబోవు చున్నావు. కాని, నీవుచూడు, అది ఆయన ఆజ్ఞలను వెంబడించుటయే, ఆయన ఏమి చేయమని చెప్పాడో. దానిని వెంబడించుటయే. తొట్రుపాటు చెందుట మరియు పడిపోవుట దానితో చేయునది. ఒక్కటి కూడాలేదు. ఒక నిజమైన యధార్ధమైన సేవకుడు, అతడు తొట్రిల్లినట్లేతే అతడు తిరిగి పైకి లేస్తాడు. అతడు విధి నిర్వహణ మార్గములో యున్నంత వరకు, అతడు ఊగిపోయినట్లైతే, దేవుడు తిన్నగా తిరిగి అతనిని దారిలోకి లాగుతాడు. కాని అతడు విధి నిర్వహణ నుండి వైదొలగినట్లైతే దేవుడు అతని పట్లభాధ్యత వహించదు. కాని అతడు విధినిర్వహణలో యున్నంత కాలము, కేవలము అతడు ఒక పురుషుడు, లేక స్త్రీ యైయున్నాడని, దేవుడు అతని పట్ల శ్రద్ధవహించును. వారు ఆయన యొక్క విధి నిర్వహణలో యున్నంత కాలము దేవుడు ఆవ్యక్తిపట్ల బాధ్యత వహించును.

సహోదరుడు బ్రెన్హాం గారిని ఈ క్రింది ప్రశ్న అడిగియున్నారు. “జన్మదినము నుండి మరణము వరకు, ఒక వ్యక్తితో నిలచియుండే దేవుని యొక్క దూతను గూర్చి వివరించడండి.”.

చాలా మంచిప్రశ్న. ఇప్పుడు, అక్కడ ఒక దూతయున్నది. ఆయన యందు భయభక్తులు గలవారి చుట్టూ దేవుని యొక్క దూత కావలిగాయుంటాడు. చూడండి? ఇప్పుడు, పాపులు దూతలను కలిగియుంటారని అది వాగ్దానము చేయబడలేదు, కేవలము అది విమోచించబడిన వారు మాత్రమే దూతలను కలిగియుంటారు. మీకు అది తెలుసా? ఆయనకు భయపడు వారిచుట్టూ యెహోవా యొక్క దూతలు కావలి యుంటారు. ఇప్పుడు, దూతలు వర్తమానికులైయున్నారు. ఇప్పుడు, నీవు దానిని ఎంతో పరిపూర్ణముగా గమనించాలని నేను కోరుచున్నాను. అది నీకు ముందు నిర్ణయమును ఋజువు చేస్తుంది. చూడండి?

ఇప్పుడు, ఒక చిన్న బిడ్డతల్లి గుండె క్రింద రూపు దిద్దుకొన్నప్పుడు.... చిన్నపిల్లలరా.. మీరు ఈ సంగతులను గ్రహించవచ్చు. చూడండి. ప్రభువు నీకు ఓ తల్లినిచ్చాడు. ఆమెనిన్ను గుండె క్రిందగా మోసియున్నది. మరియు తరువాత, ఒక రోజున ప్రభువు వచ్చి నిన్ను తల్లి గుండె నుండి దూరంగా వేరు చేశాడు. కాని నీవు ఎల్లప్పుడూ ఆమె హృదయంలో వున్నావు.

ఇప్పుడు, ఈ చిన్న శరీరము రూపుదిద్దు కొనుచుండగా, చిన్న సహజమైన శరీరము తల్లిలో రూపుదిద్ద బడుతున్నప్పుడు, ఈ సహజమైన శరీరము జన్మించగానే, ఒక ఆత్మ సంభందమైన శరీరము అక్కడ భూమి మీద దానిని స్వీకరించుటకు సిద్ధముగా యుంటుంది.

ఇప్పుడు, బిడ్డ సజీవమైన కండరాలతో పుట్టాడు, ఒక కొట్టుకొను చున్న గుండె, కాని దానిలో జీవపు ఊపిరి లేదు, దాని కండరములు కదులుచున్నాయి... చూడండి? అప్పుడు, చూడండి? అక్కడ దాని కంటే భిన్నమైనది లేనట్లైతే, అక్కడకు తరువాత రావలసిన ఆత్మ అక్కడ లేనట్లైతే, అప్పుడు మన ఊపిరి మనలను విడుస్తుంది. ఇంకెతమాత్రము మనము ఊపిరి పీల్చి జీవించలేము. ఈ శరీరము ఆక్సిజన్‌ను తీసుకొన్నప్పుడు, లేక ఊపిరి (ఊపిరితిత్తులు ఉచ్ఛ్యాశ నిధ్యత, అప్పుడు మనము చనిపోయి యున్నాము.

ఆ చిన్నబిడ్డ, తల్లి యొక్క గుండెనుండి భూమి మీద పడినపుడు, (క్రిందికి విడువబడినపుడు, " నేను ఏమి చెప్పుచున్నానో మీకు అర్ధమైనదా. నేను దీనిని ఈ విధానములో చెప్పుటకు కారణము ఏమనగా), ఆచిన్న బిడ్డ క్రిందపడినపుడు, ఏమి సంభవిస్తుంది? అది ముందుకు వచ్చిన వెంటనే, అది ఏడ్వనియెడల, వైద్యుడుగాని, మంత్రసానె గాని లేక ఎవరైనను, దానికి చదువు వేస్తారు, దానిని సాగదీస్తారు. అది తప్పక ఒక షాక్ ను పొందవలసియున్నది, అప్పుడు ఏమి సంభవిస్తుంది?

గమనించండి. ఒక తల్లి, ఆమె ఎంత క్రూర మైనదైననూ, ఎంత అల్పబుద్ధి గలదైనను, అక్కడ ఒక విధమైన దయ లోపల కూర్చొంటుంది. మీరు ఎన్నడైనా ఒక తల్లిని గమనించారా, ఆమెఒక తల్లి కాబోతున్నప్పుడు ? అక్కడ ఒక తియ్యనిది దానిని గూర్చియున్నది, ఆమె ఎల్లప్పుడు ఆ తియ్యనితనమును తీసుకొంటుంది. దానికి కారణము ఏమనగా ఆ చిన్నదూత, చిన్న ఆత్మ, ఈ చిన్న గుడారమునకు ఈచిన్న వర్తమానికుడు, ఈ లోములోనికి ముందుకు వచ్చుటకు సిద్ధముగా యున్నాడు. మరియు అప్పుడు, ఈ చిన్న దూత, ఈ దేహములోనికి వచ్చినపుడు (అది భూమి యొక్క చిన్నదూత, ఈ దేహమును తీసుకొనుటకు దేవుని చేత ముందుగా నిర్ణయించబడిన ఆత్మ అప్పుడు ఆ బిడ్డ ఒక ఎంపికను కలిగి యుండవలసి యున్నది.

అది దాని తీర్మానమును చేస్తుంది. తరువాత ఇది సంభవించినపుడు, అప్పుడు ఇక్కడకు వచ్చుచున్న ప్రభువు యొక్క దూతను మీరు చూడగలరు, అదే ఆత్మసంభంధమైన శరీరము నిత్యమైనది.

ఇది చనిపోవుచున్న శరీరములో చనిపోవుచున్న ఆత్మ కాని ఇప్పుడు, నీవు ఒకేసారి రెండు శరీరములలో ఉండవు, అయితే ఒకేసారి నీలో రెండు స్వభావములు ఉండవచ్చు. ఇప్పుడు ప్రభువు యొక్క ఆత్మస్వభావము ఏమనగా... నీవు తిరిగి జన్మించినపుడు, ఒక చిన్న బిడ్డవలె నీవు భౌతికముగా జన్మించలేదు. కాని ఏమి సంభవించింది, ఆత్మ సంభంధమైన జన్మ నీలోనికి వచ్చియున్నది. ఇప్పుడు దేవుని యొక్క ఆత్మసంబంధమైన జన్మ. నీ హృదయములో ఎదుగుచుండగా, అక్కడ ఒక పరలోకపు శరీరము, ఆ ఆత్మను స్వీకరించుటకు. ఎదుగుచున్నది. మరియు ఈ శరీరమును జీవము విడిచినప్పుడు, అది ఆశరీరములోనికి వెళుతుంది. సరిగ్గా ఆదేహము భూమికి హాజరు పర్చబడగానే ఆత్మలోనికి వస్తుంది. మరియు ఆత్య శరీరమును విడిచినపుడు, అక్కడ ఒక శరీరము కనిపెట్టుచున్నది. “ఈ భూసంబంధమైన గుడారము శిధిలమై పోయిన తరువాత, మనకొరకు ఇదివరకే ఒకటి కనిపెట్టుచున్నది. “చూశారా? అది అంతే, ప్రజల యొక్క ఆత్మసంభందమైన శరీరము. (9)

ఇంకా ముందుకు (సహవాసము) అను ఆయన చివరి వర్తమానములో బ్రదర్ బ్రెన్‌హాం చెప్పారు. ఇక్కడయున్న గ్రంథమువలె, రెండు పుస్తకములు ఒక్కటి యున్నవని అక్కడ మనము మాట్లాడుచున్నాము, జీవగ్రంథమదియే, నీవు జన్మించినప్పుడు, మొదటి జీవగ్రంథము పైకి వచ్చుచున్నది. అది నీ సమజమైన పుట్టుక చూడండి? కాని ఒకప్పుడు, ఆ వెనుక అక్కడ ఒక చిన్న జీవపు గోధుమ గింజ యున్నది, చూడండి, అక్కడ ఒక చిన్న జీవపు ఎ గోధుమగింజ పడియున్నది, నీవు ఆశ్చర్యపోతావు, “ అది ఎక్కడ నుండి వచ్చింది? ఏమిటి– ఈ వింతైన కార్యములేమిటి?

“నన్నే స్వయముగా తీసుకొని, నేను దీనిని చెప్పుచున్నాను, నీవు చెప్పబోవు చున్నట్లుగా,” విలియం బ్రెన్హాం సరే, నలుబది సంవత్సరముల క్రితము యున్న విలియం బ్రెన్హాం నీవు ఈ రాత్రి ఇక్కడ యున్నాడు.” ఆ వెనుక ఎవరో అంటారు,

"ఓ, వాడు దుర్మార్గులలో ఒకడు," చూడండి? కారణము నేను చార్లెస్ మరియు ఎల్లా బ్రెన్హాంలకు పుట్టి యున్నాను. వారి స్వభావముతో నేను ఒక పాపినైయున్నాను. నేను ఈలోకమునకు ఒక అబద్ధికుడిగా వచ్చాను.. మరియు లోకసంభంధమైన అలవాట్లన్నియు అక్కడేయున్నాయి. కాని అక్కడే లోపల మరొక స్వభావము కూడా హాజరైయున్నది, చూడండి, దేవుని చేతముందుగా నిర్ణయించబడినది అక్కడ యున్నది. ఈ ఒకేశరీరములో రెండు స్వభావములక్కడ వున్నాయి.

సరే, నేను ఒక దానికే భోజనం పెడతాను. అది పెరుగుతూయుండగా, "దాద్-డా", అని నేను పొట్టమీద ప్రాకాను. మొదటి సంగతిమీకు తెలుసా, నేను ఒక అ బద్ధికుడుగా మారాను, ఒక పాపిగా సమస్తమూ చేశాను. కారణము నేను ఆ మార్గములో పెంచబడ్డాను. కాని ఆ లోపట ఎల్లవేళల ఒకజీవపు కిరణము ఉన్నది.

ఒక చిన్న బాలుడిగా ఆ సెలయేటి ఒడ్డున నేను కూర్చొన్నప్పుడు నాకు గుర్తున్నది. నేను అక్కడ కూర్చొని రాత్రి వేళలో చుట్టూచూసేవాడిని. అమ్మ, నాన్న, వారు ఇప్పుడు విశ్రాంతిలోనికి వెళ్ళియున్నారు. ఆ దినములలో వారు పాపునైయున్నారు. మా ఇంటిలో ఏమాత్రము క్రైస్తవ్యము లేదు. ఓ, అయ్యో త్రాగు బోతుల విందులు, జలసాగా నడుపుట నన్ను రోగిగా చేసింది. అప్పుడు నేను నా కుక్కను మరియు నా లాంతరును జరిగేది. అది తీసుకొని అడవులలోనికి వెళ్ళు రాత్రాంతాగడిపే వాడిని చలికాలములో ఆ పార్టీలు ముగిసేవరకు నేను వేటాడుతూ వుండేవాడిని. బహుశ ఉదయము తెల్లవారగానే, ఇంటికి వచ్చేవాడిని, ఆ పార్టీలు ముగించబడకపోతే, నేను షడ్డు పైకి వెళ్ళి నిద్రపోయి, తెల్లవారుటకొరకు కనిపెట్టేవాడను.

అప్పుడు అసమయములను గూర్చి నేను ఆలో చించినపుడు, ఆ వేసవి కాలములో నేను, నా పుల్లలన్నిటిని పోగుచేసి, వర్షము పడినచోట, ఒక గాలి కొరకు కనిపెట్టేవాడిని, అకజీవుడేవాడిని, కర్రలు నీళ్ళలో నిలబడియుండేవి నేను చేపలను వేటాడుతూ వుండేవాడిని, నాముసలి పెంపుడు కుక్క అక్కడ పరుండియున్నది. నేనంటాను, "ఇక్కడ చూడు, మీకు తెలుసా, పోయిన చలికాలము ఒక రాత్రి ఇక్కడ నేను బసచేశాను.

నేను ఇక్కడే నిప్పులు రాజబెట్టి, నా ముసలి కుక్కను ఒక చెట్టుకు కట్టివేసి కనిపెడుతున్నాను, నేను ఇక్కడ నిప్పులు కలిగియున్నాను, అది భూమిలో అయిదు అంగుళములలోతు వరకు మంచుతో గడ్డకట్టింది. కాని, చిన్న పుష్పము, నీవు ఎక్కడ నుండి వచ్చావు? నీవు ఎక్కడ నుండి వచ్చావు? ఇక్కడకు ఎవరు వచ్చి నిన్ను నాటారు? "చూడండి? అచిన్నపప్పము, నేనంటాను, "ఎందుచేత, అది సమస్తమూ గడ్డకట్టుకు పోయింది, మరియు నేను దాని మీద నిప్పులు రాజబెట్టాను మంచుతో గడ్డకట్టే పదార్ధమేగాక, నేను అక్కడ కాల్చివేసిన పెద్ద మొద్దుయొక్క వేడి పదార్ధము కూడా అక్కడ యున్నది. మరియు ఇది నూ నీవు అక్కడయున్నావు, నీవు సజీవముగా యున్నావు. నీవు ఎక్కడ నుండి వచ్చావు?"

అది ఏమైయున్నది? అక్కడ మరొక విలియం బ్రైన్హాం యున్నాడు అక్కడ ఒక చిన్న నిత్యజీవపు అణువుయున్నది, దేవుని యొక్క జన్యువుల నుండి, దేవుని యొక్క వాక్యము అక్కడ నాటబడియున్నది. మీలో ప్రతి ఒక్కరు అదే సంగతులను తలంచవచ్చు. చూడండి, అది ఎ పనిచేస్తుంది. అప్పుడు నేను చెట్టువైపు పైకిచూసి, నేననుకొన్నాను. "ఓ ఆకు, పోయిన సంవత్సరము నీవు రాలిపోవుటను నేను చూశాను, మరలానీవు అక్కడకు ఎందుకు వచ్చావు? నీవు ఎక్కడు నుండి వచ్చావు? ఏది నిన్ను ఇక్కడకు తెచ్చింది? చూడండి, అదే, ఆశరీరములో పనిచేయుచున్న నిత్యజీవము.

ఇప్పుడు, ఒక రోజున నేను నడుచు చుండగా, ఆ స్వరము మాట్లాడుచున్నది.

"ఎన్నడూ పొగత్రాగవద్దు, సారాయి త్రాగవద్దు. అలాటి చెయ్యవద్దు." ఆ యవ్వనస్థులందరూ పెద్దవారయ్యారు. చూడండి, అక్కడ ఏదో కదులుచున్నది. కాని అప్పుడు ఒక్కసారి నేను పైకి చూశాను, నేనన్నాను. "నేను చార్లెస్ మరియు ఎల్లాబ్రెన్హాంల కుమారుడను కాదు, అక్కడ ఏదోనన్ను పిలుచుచున్నది, "నాచిన్న పక్షిరాజువలె". నేను ఒక కోడిపిల్లను కాదు, అదిగో అక్కడ, ఎక్కడో ఏదో యున్నది. ఓ గొప్ప యెహోవా, నీవు ఎవరివైనను పైకి తెరువుము! నీను ఇంటికి రాగోరు చున్నాను. అక్కడ ఏదో నన్ను పిలచుచున్నది."

అప్పుడు నేను తిరిగి జన్మించాను. ఆ చిన్న జీవము అక్కడ యుండియున్నది. జీవపు నీరు దానిమీద పోయబడినాయి. అప్పుడు అది ఎదుగుట ప్రారంభించింది.

ఇప్పుడు, ఆ పాత జీవితము క్షమింపబడింది. దేవుని యొక్క మరపురాని సముద్రములో పడవేయబడింది. ఒక ఎంతమాత్రము ఎన్నడూ అది నాకు వ్యతిరేకముగా గుర్తుంచు కొనబడదు, చూడండి? ఇప్పుడు (మనము మనము ఎన్నడూ పాపము చేయని వారముగా) దేవుని యొక్క సన్నిధిలో నీతి మంతులుగా తీర్చబడియున్నాము.

Reference:

[1] "Revelation, Book of Symbols", par, 52-55
2] "Oneness" (Vol.10 No.2), par.33
[3] "Questions and Answers", COD-Book 2, Pg.1148-1158
"Q-No.378and 381
[4] "Communion" (Vol.8 No.4), par. 44-53

Spiritual Building - Stone No. 69 (new 2015) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg, Germany, www.biblebelievers.de

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it (Bro. Branham in "Conduct-Order-Doctrine".pg.724).

Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via) G.Konduru,
Krishna Dist, A.P.,Pin -521 230. Cell: 7337055758